# తంబూర యక్షగానం

తంబూరతో యక్షగానం చెయ్యటాన్ని తంబూర యక్షగానం అంటారు. ఈ కళ శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో ప్రచారంలో ఉంది. ఈ కళలో పల్లయ దాసుగారికి ప్రతిభవున్నదనీ, వారు చాలామందికి నేర్పారనిచెప్పకుంటారు. వీరి వేషధారణ మరియు కథచెప్ప శైలి బుర్రకథను పోలి ఉంటాయి. కానీ బుర్రకథలో ఉన్న హాస్యసంభాషణలు ఉండవు. కథ మొదలు పెట్టినదిమొదలూ కథకుడు గాత్రంతో, నృత్యముతో (చిందు) ఆపకుండా కథను చెప్పను. అందువలన బుర్రకథకన్నా ఈ కథ శ్రమతో కూడింది. కథకున, వంతలకు పాటపై పట్టుకావాలి. ఆపకుండా కథచెప్పాలి.

వీరు సుందరాకాండ, కిష్కిందకాండ, అరణ్యకాండ మొదలయిన కథలను పాటరూపంలో హావభావాలు ప్రదర్శిస్తూ నృత్యంచేస్తూ చెబుతారు.

వీరిని దేవుని ఉత్సవాలకు, వినాయకచవితి, గౌరిపౌర్ణమి మొదలయిన పండుగలకు పిలిచి గ్రామస్థులు కథ చెప్పించుకొని తెల్లవార్లూ కాలక్షేపం చేస్తారు.

ప్రభుత్వం తమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రచారం కొరకు వీరి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ బృందాలు శ్రీకాకుళం జిల్లాలో 3, విజయనగరం జిల్లాలో 4 ఉన్నారు.